భారత రాజ్యాంగం.. దేశ ప్రగతికి మార్గదర్శకం

భారత రాజ్యాంగం

- భారత రాజ్యాంగం ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. వలసపాలన కాలంలోనే రాజ్యాంగానికి అంకురార్పణ జరిగింది.
- భారత రాజ్యాంగం ఎన్నెన్నో ప్రత్యేకతల సమాహారం. వలస పాలన నుంచి విముక్తి పొందిన భారతీయులకు కొత్త వెలుగులు ప్రసాదిస్తూ, సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేసింది.
- రాజ్యాంగం అంటే ఒక దేశ ప్రజలు, పాలకులు పాలనా యంత్రాంగం పాటించాల్సిన అత్యున్నత చట్టం.
- దీనిలో ప్రభుత్వ విభాగాలు, వాటి స్వభావం, లక్ష్యాలు, ఆశయాలను వివరించింది.
- ప్రపంచంలో రాజనీతిని శాస్త్రీయంగా మొదటి సారి అధ్యయనం చేసింది గ్రీకులు.
- రాజనీతి శాస్త్ర పితామహుడు, గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ 158 రాజ్యాంగాలను విస్తృతంగా అధ్యయనం చేసి రాజ్యాంగం అనే భావనను తొలిసారి ప్రతిపాదించి వివరించాడు.
- ప్రపంచంలో తొలి రాజ్యాంగం బ్రిటిష్ రాజ్యాంగం
- తొలి లిఖిత రాజ్యాంగం అమెరికా.
  పెద్ద రాజ్యాంగం భారత్

భారత రాజ్యాంగం చారిత్రక పరిణామ క్రమం

- 1934లో తొలిసారి మానవేంద్ర రాయ్ రాజ్యాంగ సభ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. 1935 నుంచి అధికారిక డిమాండ్‌గా మారింది.
- రాజ్యాంగ పరిషత్ ఏర్పాటును తొలిసారి ప్రతిపాదించిన రాజకీయ పార్టీ స్వరాజ్య పార్టీ
- 1918, డిసెంబర్‌లో జరిగిన భారతీయ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో భారతీయ ప్రజాప్రతినిధులతో కూడిన రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.
- 1942 నాటి క్రిప్స్ మిషన్ రాజ్యాంగ పరిషత్ ఏర్పాటుకు అధికారికంగా ప్రతిపాదించింది.
- 1946లో కేబినెట్ కమిటీ రాయబార సిఫారసుల మేరకు రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది.
- భారత్ రాజ్యాంగ నిర్మాతలు 70 శాతం పైగా అంశాలను 1935 చట్టం నుంచి గ్రహించారు
- 1946, డిసెంబర్ 6న రాజ్యాంగ పరిషత్ ఆవిర్భావం జరిగింది
- నాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జేబీ కృపలానీ తాత్కాలిక అధ్యక్షుడిగా డా. సచ్చిదానంద సిన్హాను నియమించారు.
- తాత్కాలిక చైర్మన్ హోదాలో సీనియర్ సభ్యుడైన డా. సచ్చిదానంద సిన్హా అధ్యక్షతన 1946, డిసెంబర్ 9న అసెంబ్లీ రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశం ప్రారంభమైంది.
- ఈ సమావేశానికి 211 మంది సభ్యులు హాజరయ్యారు.
- 1946, డిసెంబర్ 11న రాజ్యాంగ పరిషత్ శాశ్వత అధ్యక్షుడిగా బాబు రాజేంద్రప్రసాద్, రాజ్యాంగ పరిషత్ ఉపాధ్యక్షులు హెచ్‌సీ ముఖర్జీ, వీటీ కృష్ణమాచారి ఎన్నికయ్యారు.
- రాజ్యాంగ సలహాదారు బెనగళ్ నర్సింహారావును ఎన్నుకున్నారు.
- రాజ్యాంగ పరిషత్‌కు కార్యదర్శి హెచ్‌బీ అయ్యంగార్‌ను నియమించారు.
- 1948 ఫిబ్రవరిలో రాజ్యాంగ ముసాయిదా ప్రతిని తయారు చేశారు.

పోటీ పరీక్షల ప్రత్యేకం
పాలిటీ

రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికైన వివిధ వర్గాల ప్రముఖులు

- అఖిల భారత కాంగ్రెస్ పార్టీ – బాబు రాజేంద్ర ప్రసాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూ
- ముస్లింలీగ్ – మౌలానా అబుల్ కలాం ఆజాద్, సయ్యద్ సాదుల్లా
- సిక్కులు – సర్దార్ బల్దేవ్ సింగ్
- ఆంగ్లో ఇండియన్లు – ఫ్రాంక్ ఆంథోని
- మైనారిటీలు – హెచ్‌సీ ముఖర్జీ

అఖిల భారత్ షెడ్యూలు

- మహిళా సమాఖ్య – హన్సా మెహతా
- హిందూ మహాసభ – శ్యాం ప్రసాద్ ముఖర్జీ, ఎం ఆర్ జయకర్
- ఎన్నికల్లో పోటీ చేయకుండా అసాధారణ వ్యక్తులుగా పరిషత్‌లో నామినేట్ అయినవారు సర్వేపల్లి రాధాకృష్ణన్, కేటీ షా, గోపాలస్వామి అయ్యంగార్ తదితరులున్నారు.
- రాజ్యాంగ రూపకల్పనలో దాక్షాయిణి దళిత మహిళ, సరోజినీ నాయుడు సహా 15 మంది మహిళలు రాజ్యాంగ సభ్యులుగా కీలకపాత్ర పోషించారు.

రాజ్యాంగ పరిషత్ నిర్మాణం

- కేబినెట్ కమిటీ రాయబార సిఫారసుల మేరకు రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంఖ్య ఎన్నిక విధానం, ఇతర ప్రక్రియలను నిర్ణయించారు. 1946, జూలై, ఆగస్టులో రాజ్యాంగ పరిషత్ ఎన్నికలు జరిగాయి.
- ప్రతి ప్రావిన్స్ నుంచి సుమారు 10 లక్షల జనాభాకు ఒక సభ్యుడి చొప్పున ప్రాతినిధ్యం వహించారు.
- బ్రిటిష్ పాలిత ప్రాంతాల్లో మహమ్మదీయులు, సిక్కులు, జనరల్ కేటగిరీలకు దామాషా ప్రకారం సీట్లు కేటాయించారు.
- రాజ్యాంగ పరిషత్‌లోని సభ్యుల సంఖ్య 389. ఇందులో 292 మంది బ్రిటిష్ ఇండియా నుంచి ఎన్నుకున్నారు. వీరిని బ్రిటిష్ పాలిత ప్రాంతాలు లేదా గవర్నర్ ప్రావిన్స్‌ల నుంచి ఎన్నికైన శాసనసభ్యుల నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నుకొన్నారు. నాడు మొత్తం 11 ప్రావిన్స్‌లు ఉన్నాయి. మద్రాస్, బొంబాయి, యునైటెడ్ ప్రావిన్స్, బీహార్, సెంట్రల్ ప్రావిన్స్, ఒడిశా, పంజాబ్ నార్త్‌వెస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్స్, సింధ్, బెంగాల్, అసోం
- అవిభాజ్యిత భారత రాజ్యాంగ పరిషత్‌లో మొత్తం సభ్యుల సంఖ్య 389
- బ్రిటిష్ ఇండియాలోని 11 గవర్నర్ పాలిత రాష్ట్రాల నుంచి 292 మంది ఎన్నికయ్యారు.
- చీఫ్ కమిషనర్ ప్రాంతాల నుంచి నలుగురు సభ్యులు, స్వదేశీ సంస్థానాల నుంచి 93 మంది నియమితులయ్యారు.

మతాలు, సామాజిక వర్గాల వారీగా సభ్యుల సంఖ్య

- హిందువులు – 160
- క్రిస్టియన్లు – 7
- సిక్కులు – 5
- ఆంగ్లో ఇండియన్లు – 3
- దళితులు – 33
- మహిళలు – 15
- పార్శీలు – 3
- ముస్లింలు – 3
- తరువాత కొంత కాలానికి ముస్లింలీగ్ రాజ్యాంగ సభ నుంచి వైదొలగడంతో రాజ్యాంగ సభ సభ్యుల సంఖ్య 299కి తగ్గింది.
- ఇందులో బ్రిటిష్ ఇండియా ప్రాంతాల నుంచి 229 మంది స్వదేశీ సంస్థానాలకు 70 మంది ప్రాతినిధ్యం వహించారు. రాజ్యాంగ సభలో 15 మంది మహిళలు ఉన్నారు.

రాజ్యాంగం రూపొందించడంలో భాగస్వాములైన మహిళలు

1. అన్నీ మస్కరీన్
2. హంస జీవరాజ్ మెహతా
3. దాక్షాయణి వేలాయుదన్
4. అమృత్ కౌర్ 5. అమ్ము స్వామినాథర్
6. దుర్గాబాయి దేశ్‌ముఖ్ 7. బేగం ఇజాజ్ రసుల్
8. విజయలక్ష్మీ పండిట్ 9. కమలా చౌదరి
10. లీలా రాయ్ 11. సుచేత కృపలానీ
12. మాలతీ చౌదరి 13. పూర్ణిమ బెనర్జీ
14. రేణుకా రాయ్ 15. సరోజినీ నాయుడు

రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికైన తెలుగువారు

- టంగుటూరు ప్రకాశం పంతులు, నీలం సంజీవ రెడ్డి, పట్టాభి సీతారామయ్య, దుర్గాబాయి దేశ్‌ముఖ్, కళా వెంకట్‌రావు, కల్లూరు సుబ్బారావు, మోటూరు సత్యనారాయణ, ఎన్‌జీ రంగా, బొబ్బిలి రాజా రామకృష్ణ రంగారావులు ఎన్నికయ్యారు.
- రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947లో ముసాయిదా కమిటీ డాక్టర్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడింది. దీంట్లో ఏడుగురు సభ్యులతో కూడిన ప్రధాన కమిటీతో కొన్ని ఉప కమిటీలు ఏర్పడ్డాయి.
- రాజ్యాంగ పరిషత్‌కు సలహాదారుగా బెనగళ్ నర్సింహారావు నియమితులయ్యారు.
- 1946, డిసెంబర్ 9న రాజ్యాంగ పరిషత్ తొలిసారి సమావేశమైంది.
- భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని 1949, నవంబర్ 26న ఆమోదించింది.
- ముసాయిదా తయారీలో భాగంగా అంబేద్కర్ స్వయంగా 60 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా చదివారు.
- రాజ్యాంగ నిర్మాణానికి పట్టిన సమయం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు
- రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశం అయ్యింది. ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాయడానికి పట్టింది.
- రాజ్యాంగ ప్రతిని తయారు చేసేక్రమంలో రాజ్యాంగ సభకు ముందు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది.
- రాజ్యాంగ సభకు హెచ్ వీ కామత్ ఎక్కువగా ప్రతిపాదనలు చేశారు.
- 1950, జనవరి 24న రాజ్యాంగ సభ చివరి సమావేశం జరిగింది.
- రాజ్యాంగ పరిషత్‌ను ఉద్దేశించి చివరిగా ప్రసంగించిన వ్యక్తి డా. రాజేంద్రప్రసాద్
- రాజ్యాంగాన్ని ఆమోదించిన తరువాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమరయోధురాలు పూర్ణిమ బెనర్జీ ఆలపించారు.
- 1950, జనవరి 26న ఉదయం 10:18 నిమిషాలకు రాజ్యాంగం అమల్లోకి వచ్చింది.
- భారత రాజ్యాంగానికి ఢిల్లీ లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో ఆమోదం తెలిపారు.
- రాజ్యాంగంలోని చిత్రాలను శాంతినికేతన్‌కు చెందిన 'నందలాల్ బోస్' వేశారు.
- ప్రస్తుతం మన రాజ్యాంగంలో 25 అధ్యాయాలు, 448 అధికరణాలు 12 షెడ్యూల్స్ ఉన్నాయి.
- ఏడున్నర దశాబ్దాల కాలంలో 106 రాజ్యాంగ సవరణలు జరిగాయి.
- భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలో అతిపెద్దది. ఇందులో 1,46,000 పదాలు ఉన్నాయి.
- రాజ్యాంగ రచనకు రూ. 64 లక్షలు ఖర్చయ్యాయి.
- రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు 22 అధ్యాయాలు, 395 ప్రకరణలు, 8 షెడ్యూల్స్ ఉన్నాయి.
- దేశ రాజ్యాంగం అమెరికా రాజ్యాంగం కంటే 30 రెట్లు పెద్దది.
- వివిధ దేశాల రాజ్యాంగాల నుంచి సమాచారాన్ని సేకరించడం వల్ల భారత రాజ్యాంగాన్ని 'బ్యాగ్ ఆఫ్ బారోయింగ్స్'గా పిలుస్తారు.

జనవరి 26 – రాజ్యాంగ అమలు తేదీ

- జనవరి 26ను రాజ్యాంగ అమలు తేదీగా నిర్ణయించడానికి చారిత్రక నేపథ్యం ఉంది. నెహ్రూ అధ్యక్షతన జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ లాహోర్ సమావేశం జనవరి 26న పూర్ణ స్వరాజ్య దినోత్సవంగా ప్రకటించింది. ఆ సంఘటనకు గుర్తుగా జనవరి 26ను అమలు తేదీగా నిర్ణయించారు.

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం

- 2015లో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 125వ జన్మ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రభుత్వం నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించి, ఆ సంవత్సరం నవంబర్ 19న అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రధాని మోదీ 50వ మన్‌కీ బాత్‌లో దీని గురించి ప్రస్తావించారు. నాటి నుంచి నవంబర్ 26 జాతీయ న్యాయ దినోత్సవంగా కాకుండా రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకొంటారు. జనవరి 26ను స్వాతంత్ర్యోద్యమకారులు భారత స్వాతంత్ర్య దినోత్సవంగా భావిస్తూ వచ్చారు.

రాజ్యాంగ పరిషత్ ముఖ్య కమిటీలు – అధ్యక్షులు

- రాజ్యాంగ పరిషత్‌లో వివిధ అంశాలను పరిశీలించడానికి 22 కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో అత్యంత ముఖ్యమైనది డ్రాఫ్టింగ్ కమిటీ. 1947, ఆగస్ట్ 29న బీఆర్ అంబేద్కర్ అధ్యక్షులుగా ఆరుగురు సభ్యులతో ముసాయిదా కమిటీ ఏర్పడింది.
- రాజ్యాంగ పరిషత్‌లో అతి ముఖ్యమైనది ముసాయిదా కమిటీ. ఈ కమిటీ 1947, ఆగస్ట్ 29న ఏర్పాటైంది. అతి పెద్ద సలహా కమిటీ. ముసాయిదా కమిటీ సభ్యుల సంఖ్య 6.

అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్,
శ్రీసాయి కోచింగ్ సెంటర్,
కోదాడ,
9948750605

విద్య, ఉద్యోగ సమాచారం

ఎగ్జిక్యూటివ్ ట్రెయినీలు...

నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 167
- **పోస్టులు:** గ్రాడ్యుయేట్ ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 15
- **వెబ్‌సైట్:** https://www.nlcindia.in

నిట్‌లో...

నాగాలాండ్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 19
- **పోస్టులు:** అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **విభాగాలు:** మెకానికల్, సివిల్, ఈసీఈ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఇంగ్లిష్, మ్యాథ్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 4
- **వెబ్‌సైట్:** nitnagalandrec.samarth.edu.in

ఐయూఏసీలో...

ఇంటర్ యూనివర్సిటీ యాక్సిలరేటర్ సెంటర్ (ఐయూఏసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అసిస్టెంట్, ఎల్‌డీసీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 5
- **వెబ్‌సైట్:** www.iuac.res.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : పాలిటీ, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

డిసెంబర్ 7 తరువాయి..

నింగోల్ చక్కౌబా పండుగను ఏ రాష్ట్రంలో జరుపుకొంటారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

13. జీ20 డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ వర్కింగ్ గ్రూప్ సమావేశం ఎక్కడ జరిగింది?
    1) పారిస్ (యూకే)
    2) న్యూఢిల్లీ (ఇండియా)
    3) న్యూయార్క్ (యూఎస్ఏ)
    4) బెలెం (బ్రెజిల్)
14. 2024 కోసం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే నూతన పేరు?
    1) పారక్ రాష్ట్రీయ సర్వేక్షణ్
    2) ఉదాన్ సర్వే
    3) విద్య వికాస్ సర్వే
    4) సార్వ్ ఉన్నతి సర్వే
15. భారత సైన్యం, ఇండోనేషియా సైన్యం మధ్య సంయుక్త సైనిక విన్యాసాల పేరు ఏమిటి?
    1) ఇంద్ర శక్తి 2) గరుడ శక్తి
    3) యుద్ధ అభ్యాస్ 4) వజ్ర శక్తి
16. గ్యాస్ట్రోడియా లోహిటెన్సిస్ అంటే ఏమిటి?
    1) Fish
    2) Orchid species
    3) Butterfly 4) Spider
17. ఆసియా అభివృద్ధి బ్యాంకు పసిఫిక్ ప్రాంతంలో విపత్తులను తట్టుకునే ప్రయత్నాలను మెరుగుపరచడానికి నూతన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించింది. ఏడీబీలో ఎన్ని సభ్య దేశాలు ఉన్నాయి?
    1) 67 2) 68 3) 69 4) 70
18. ఏ1 ప్రిపేర్డ్‌నెస్ ఇండెక్స్‌లో భారత్ ర్యాంకు?
    1) 54 2) 65 3) 68 4) 72
19. ఇండియన్ స్పేస్ లీసెర్చ్ ఆర్గనైజేషన్ దేశ మొదటి అనలాగ్ స్పేస్ మిషన్‌ను ఏ రాష్ట్రం/యూటీలో ప్రారంభించింది?
    1) జమ్మూ కశ్మీర్
    2) ఉత్తరాఖండ్
    3) హిమాచల్ ప్రదేశ్ 4) లడఖ్

జవాబులు			
13. 4	14. 1	15. 2	16. 2
17. 3	18. 4	19. 4	

1. ఏనుగుల మరణాల కారణంగా వార్తల్లో ప్రస్తావించిన కోడో మిల్లెట్ అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉన్న రాష్ట్రం?
   1) బీహార్ 2) గుజరాత్
   3) హర్యానా 4) మధ్యప్రదేశ్
2. ఇజ్రాయెల్ నూతన లేజర్ ఆధారిత యాంటీ మిసైల్ డిఫెన్స్ సిస్టం పేరు?
   1) ఐరన్ బీమ్ 2) ఐరన్ డోమ్
   3) ఐరన్ షీల్డ్ 4) ఐరన్ వాల్
3. లిపులేఖ్ పాస్‌ను స్కేల్ చేసిన మొదటి మహిళా బైకర్ ఎవరు?
   1) రాణి రాంపాల్
   2) అరుణిమా సిన్హా
   3) కాంచన్ ఉగుర్‌సాండీ
   4) సునీతా విలియమ్స్
4. హింగోజ్ వార్ పండుగ ఏ రాష్ట్రానికి సంబంధించినది?
   1) గుజరాత్ 2) మహారాష్ట్ర
   3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్
5. మొదటి జాతీయ సాంస్కృతిక పైథియన్ గేమ్స్ ఎక్కడ నిర్వహించారు?
   1) లక్నో 2) జైపూర్
   3) న్యూఢిల్లీ 4) పంచకుల
6. టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత ఐదో బౌలర్?
   1) ఇశాంత్ శర్మ
   2) రవీంద్ర జడేజా
   3) రవిచంద్రన్ అశ్విన్
   4) మహ్మద్ షమీ
7. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ ఎక్కడ జరుగుతుంది?
   1) పారిస్ 2) లండన్
   3) బ్రస్సెల్స్ 4) జెనీవా
8. నింగోల్ చక్కౌబా పండుగను ఏ రాష్ట్రంలో జరుపుకొంటారు?
   1) త్రిపుర 2) నాగాలాండ్
   3) మణిపూర్ 4) మేఘాలయా
9. అబ్దుల్ రహీమ్ రాథర్ ఏ రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంత శాసనసభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు?
   1) తెలంగాణ 2) కర్ణాటక
   3) జమ్మూ కశ్మీర్
   4) హిమాచల్ ప్రదేశ్
10. వృద్ధిమాన్ సాహా ఏ క్రీడ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు?
    1) క్రికెట్ 2) కబడ్డీ
    3) హాకీ 4) వాలీబాల్
11. మైమా సంధు ఏ దేశానికి అధ్యక్షుడయ్యారు?
    1) పోలాండ్ 2) బెలారస్
    3) మారిషస్ 4) మాల్డోవా
12. ఉత్తరప్రదేశ్ అథారిటీ ఫర్ అడ్వాన్స్ రూలింగ్ ప్రీపెయిడ్ వోచర్లకు ఎంత పన్ను విధించబడుతుంది?
    1) 12 శాతం 2) 17 శాతం
    3) 18 శాతం 4) 19 శాతం
13. భారత జీడీపీలో అత్యధిక వాటాను కలిగి ఉన్న రాష్ట్రం?
    1) మహారాష్ట్ర 2) హర్యానా
    3) గుజరాత్ 4) కేరళ
14. 2024, అక్టోబర్‌లో జీఎస్టీ ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వసూలయ్యాయి?
    1) రూ.1.87 లక్షల కోట్లు
    2) రూ.1.67 లక్షల కోట్లు
    3) రూ.1.55 లక్షల కోట్లు
    4) రూ.1.07 లక్షల కోట్లు
15. రాజేశ్ కుమార్ సింగ్ రక్షణ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అతను ఎవరి స్థానంలో వచ్చాడు?
    1) అమీ పాండే 2) టీవీ సోమనాథ్
    3) దీప్తి ఘర్ 4) గిరిధర్ అరమనె
16. పారిస్ మాస్టర్స్ టైటిల్ 2024 గెలుచుకున్న టెన్నిస్ ఆటగాడు ఎవరు?
    1) జన్నిక్ సిన్నర్
    2) మెద్వదేవ్
    3) అలెగ్జాండర్ జ్వెరెవ్
    4) ఆండ్రు రుబ్‌లెవ్
17. మౌంట్ లెవోటోబీ లకీ లాకీ అగ్నిపర్వతం ఏ దేశంలో విస్ఫోటనం కారణంగా 10 మంది మరణించారు?
    1) జపాన్ 2) తైవాన్
    3) ఇండోనేషియా 4) ఫిలిప్పీన్స్

జవాబులు				
1.4	2.1	3.3	4.3	5.4
6.2	7.2	8.3	9.3	10.1
11.4	12.3	13.1	14.1	15.4
16.3	17.3			

1. ఇటీవల ఏ దేశం 2036 ఒలింపిక్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి ఉద్దేశించిన లేఖను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఆమోదం కోసం పంపింది?
   1) ఆస్ట్రేలియా 2) యూఎస్ఏ
   3) ఇండియా 4) దక్షిణాఫ్రికా
2. దేశంలో మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో ఏ రాష్ట్ర పోలీసులు రెండో స్థానంలో నిలిచారు?
   1) తెలంగాణ 2) ఏపీ
   3) మహారాష్ట్ర 4) తమిళనాడు
3. రాష్ట్ర సర్వీసుల్లో మహిళలకు 35 శాతం ఉద్యోగ రిజర్వేషన్లను ఏ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది?
   1) ఏపీ 2) తెలంగాణ
   3) తమిళనాడు 4) మధ్యప్రదేశ్
4. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించే లక్ష్యంతో దీపం 2.0 పథకాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
   1) ఏపీ 2) తెలంగాణ
   3) మహారాష్ట్ర 4) కేరళ
5. డొనాల్డ్ ట్రంప్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ఎన్నో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?
   1) 47 2) 45 3) 48 4) 50
6. న్యూఢిల్లీలో 32వ కేంద్రీయ హిందీ సమితి సమావేశానికి ఎవరు అధ్యక్షత వహించారు?
   1) మోదీ 2) రాజ్‌నాథ్ సింగ్
   3) అమిత్ షా 4) జేపీ నడ్డా
7. వియత్నాం, ఇండియా ద్వైపాక్షిక ఆర్మీ ఎక్సర్‌సైజ్ 2024 ఎక్కడ నిర్వహించారు?
   1) అంబాల (హర్యానా)
   2) భోపాల్ (మధ్యప్రదేశ్)
   3) జైసల్మీర్ (రాజస్థాన్)
   4) వారణాసి (ఉత్తరప్రదేశ్)
8. గోవింద్ సాగర్ సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
   1) గుజరాత్ 2) పంజాబ్
   3) హిమాచల్‌ప్రదేశ్ 4) హర్యానా
9. 2026 వరకు ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన దేశం?
   1) ఇండియా 2) ఫ్రాన్స్
   3) ఆస్ట్రేలియా 4) బ్రెజిల్
10. డబ్ల్యూటీటీ ఫీడర్ కారకాస్ 2024లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న భారతీయ టేబుల్ టెన్నిస్ ఆటగాడు?
    1) శరత్ కమల్
    2) సౌమ్యజిత్ ఘోష్
    3) హర్మీత్ దేశాయ్
    4) ఓంబిర్లా
11. భారతదేశ విదేశీ సంబంధాల వ్యూహాత్మక రచన ఫ్రెండ్స్–ఇండియాస్ క్లోజెస్ట్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్స్ పుస్తకాన్ని రచించినవారు?
    1) ప్రొ. శ్రీరాం చౌలియా
    2) ప్రొ. ఆనంద్ ముఖర్జీ
    3) చేతన్ భగత్
    4) అరవింద్ పనగారియా
12. మన్‌దీప్ జంగ్రా ఏ క్రీడా విభాగంలో ప్రపంచ టైటిల్ కైవసం చేసుకున్నాడు?
    1) ఆర్చరీ 2) రెజ్లింగ్
    3) జూడో 4) బాక్సింగ్
13. ఇండియన్ ఓషన్ రీజియన్‌లో సముద్ర భద్రత పెంచే లక్ష్యంతో ఇటీవల నిర్వహించిన శిఖరాగ్ర సదస్సు పేరు?
    1) మహాసాగర్ సమ్మిట్
    2) సాగరమాల సమ్మిట్
    3) సాగర్ ముక్తి సమ్మిట్
    4) శివసాగర్ సమ్మిట్
14. భారత్ ఏ సంవత్సరంలో నిర్వహించే ఒలింపిక్ క్రీడల కోసం అధికారికంగా లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను సమర్పించింది?
    1) 2028 2) 2036
    3) 2032 4) 2040

జవాబులు				
1.3	2.1	3.4	4.1	5.1
6.3	7.1	8.3	9.1	10.3
11.1	12.4	13.1	14.2	

1. ఏ రెండు రాష్ట్రాల మధ్య చిరుతలు తరలించడానికి జాయింట్ కారిడార్ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు?
   1) మధ్యప్రదేశ్, రాజస్థాన్
   2) మధ్యప్రదేశ్, గుజరాత్
   3) మధ్యప్రదేశ్, జార్ఖండ్
   4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర
2. ఉన్నత విద్యను అభ్యసించే ప్రతిభావంతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం విద్యాలక్ష్మి పథకం గురించి సరైన సమాధానం?
   1) Approval by the Union cabinet on 6 November, 2024
   2) The aim is to provide financial assistance to 22 lakh people every year
   3) The scheme has been approved at a cost of Rs.3,600 crore
   4) All of the above are correct
3. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన రాష్ట్ర వ్యాప్త ఇంటింటి సర్వేకు సంబంధించి సరికాని అంశం?
   ఎ. ఈ పథకం 2024, నవంబర్ 6న ప్రారంభించారు
   బి. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సర్వే హైదరాబాద్‌లో ప్రారంభమైంది
   సి. సీఎం రేవంత్‌రెడ్డి దీన్ని ప్రారంభించారు
   డి. పొన్నం ప్రభాకర్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి
   1) ఎ, బి 2) ఎ, బి, సి
   3) ఎ, బి, డి 4) ఎ, సి, బి, డి
4. ఇటీవల వార్తల్లో నిలిచిన నింగోల్ చక్కౌబా పండుగకు సంబంధించి సరైన అంశం?
   ఎ. ఈ పండుగను మైతేయి తెగవారు జరుపుకొంటారు
   బి. ఈ పండుగకు నాగాలాండ్‌లో ప్రత్యేక గుర్తింపు ఉంది
   సి. కుటుంబ బంధాలు, ఐక్యతకు మారుపేరుగా ఉంది
   1) ఎ, బి నిజం, సి తప్పు
   2) ఎ, సి నిజం, బి తప్పు
   3) ఎ, బి, సి నిజం
   4) ఎ తప్పు, బి, సి నిజం
5. 2024 అమెరికా ఎన్నికలకు సంబంధించి సరైన సమాధానం?
   ఎ. 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు
   బి. జేడీ వాన్స్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు
   సి. అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికైన తొలి వ్యక్తి
   1) ఎ, బి 2) ఎ, బి, సి
   3) ఎ నిజం 4) ఎ, బి తప్పు
6. సుప్రీంకోర్టు ఇటీవల మార్గదర్శకాల ప్రకారం 2030 నాటికి ఏ రాష్ట్రంలో జరుగుతున్న బాల్య వివాహాలను నిర్మూలించాలని పేర్కొంది?
   1) బీహార్ 2) ఒడిశా
   3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్
7. 2025, జనవరి 28 నుంచి ఫిబ్రవరి 14 వరకు జరిగే జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
   1) గోవా 2) ఉత్తరాఖండ్
   3) తెలంగాణ 4) పశ్చిమబెంగాల్
8. డుమా బోకో ఏ దేశ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?
   1) రువాండా 2) బోట్స్‌వానా
   3) కెన్యా 4) నైజీరియా
9. వార్తల్లో కనిపించిన తాబేలు వన్యప్రాణుల అభయారణ్యం ఉత్తరప్రదేశ్‌లోని ఏ జిల్లాలో ఉంది?
   1) గోరఖ్‌పూర్ 2) ప్రయాగ్‌రాజ్
   3) వారణాసి 4) మీరట్
10. అల్‌స్టోనియా స్కాలరిస్ అంటే ఏమిటి?
    1) స్పైడర్ 2) ట్రాపికల్ ట్రీ
    3) ఇన్‌వాసివ్ సీడ్ 4) బటర్‌ఫ్లై

జవాబులు				
1.1	2.4	3.3	4.2	5.2
6.4	7.2	8.2	9.3	10.2

సత్యనారాయణ
టాపర్స్